Plantation activity where 500 Saplings were planted and distributed to various households was conducted. Sarpanch Mrs Arunakumari, Mr Kasamaneni Sridhar, MPDO Duggirala Mr Veeranjaneyulu, Secretary Mrs Alakananda have inaugurated the event by planting trees near panchayat office.

## <u>Event Photos</u>:





**రేవేంద్రపాడులో మొక్కలునాటిన కెఎల్‌యు విద్యార్థులు**

**దుగ్గిరాల:** మండలంలోని రేవేంద్రపాడులో కేఎల్ యూనివర్సిటీ విద్యార్థులు శనివారం మొక్కలు నాటారు. జాతీయ సేవాపథకం కింద వారోత్సవాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇంటింటికీ తిరిగి మొక్కలను అందజేశారు. ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ శుభాకరరాజు, శ్రీపతిరాయ్, కో-ఆర్డినేటర్‌లు డాక్టర్ వెంకటేశ్వరరావు, సురేష్, విద్యార్థి కో-ఆర్డినేటర్ వికాస్, సర్పంచి కేసంనేని అరుణకుమారి, ఎంపీడీవో వీరాంజనేయులు, టీడీపీ మండల అధ్యక్షుడు కేసంనేని శ్రీధర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న శ్రీధర్, ఎంపీడీవో తదితరులు, మొక్కలతో కేఎల్‌యూ విద్యార్థులు

**మొక్కలు నాటుదాం రండి**

**రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్ టుడే:** కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం విభాగం నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం మొక్కలు నాటారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఎంపీడీవో వీరాంజనేయులు, సర్పంచి కేసంనేని అరుణకుమారి, తెదేపా మండల అధ్యక్షుడు కేసంనేని శ్రీధర్, కార్యదర్శి అలకనంద, కేఎల్‌యూ జాతీయ సేవా పథకం అధికారులు ఆర్. శుభకరబాబు, కె. శ్రీపతిరాయ్, వెంకటేశ్వర్లు తదితరులు మొక్కలు నాటారు. విద్యార్థులు ప్రతి ఇంటికీ రెండు మొక్కల చొప్పున పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు.



**మొక్కల పెంపకంపై అవగాహన**

మొక్కలు నాటుతున్న దృశ్యం

రేవేంద్రపాడు (దుగ్గిరాల) : రేవేంద్రపాడులో కేఎల్‌యూ విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా మూడో రోజు శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కల పెంపకంపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ మండల అధ్యక్షుడు కేసంనేని శ్రీధర్, ఎంపీడీవో జి.వీరాంజనేయులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రతి ఇంటికి రెండు చొప్పున సుమారు 500 మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అలకనంద, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సుభకర్‌రాజు, కె.శ్రీపత్‌రాయ్, ఇన్‌చార్జీ డాక్టర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్లు సురేష్, వికాస్ పాల్గొన్నారు.

Dt: 21-02-2016

# Distribution of Food and Groceries

Vaddeswaram

NSS Volunteers collected an amount of 16000Rs and bought various groceries. These were distributed in Yuvataram Foundations Orphanage in Vaddeswaram Village on 21/2/2016.

**<u>Press Clippings</u>:**

### ఆశ్రమ చిన్నారులకు వితరణ

**వడ్డేశ్వరం(తాడేపల్లి), న్యూస్‌టుడే:** తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలోని యువతరం ఫౌండేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా వారు నిర్వహించే ఆశ్రమానికి కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం జాతీయ సేవా విభాగం విద్యార్థులు రూ.16 వేల విలువైన నిత్యావసర వస్తువులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అజీజ్, శ్రీనివాస్, శశిధర్, విజయ్‌కుమార్, వినీత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## Day on 5 - Awareness Sanitation and Water Harvesting **Dt:22/2/2016**

NSS Volunteers went to the villagers and created awareness on Sanitation due to drainage flow in their households which is acquired from the survey done. Villagers were given training on how to create pot holes to let drain water and the tips to have mosquito free surroundings. Also Bleaching powder was sprayed on the open drain systems near the households.

### ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పారిశుద్యంపై అవగాహన

**దుగ్గిరాల:** మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పారిశుద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో మురుగునీటి పారుదల సౌకర్యాలు, ప్రజలు వినియోగిస్తున్న త్రాగునీరు, చేతిపంపుల పరిసరాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చెత్త,చెదారం మురుగు కాల్వల్లో వేయడం కారణంగా కలిగే అనర్థాలపై ఇంటింటికీ తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలోని త్రాగు నీటిపంపుల వద్ద బ్లీచింగ్ చల్లారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

రేవేంద్రపాడు (దుగ్గిరాల) : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కేఎల్‌యూ విద్యార్థులు వివరించారు. మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో కేఎల్‌యూ విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత - పరిసరాల పరిశుభ్రతలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన సర్వేలో ప్రధానంగా డ్రైనేజీ సమస్యను గుర్తించామని చెప్పారు. ప్రతి ఇంటి నుంచి వెలువడుతున్న మురుగు నీరు రోడ్లపైన ప్రవహించకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించామన్నారు. మురుగు నీటి కుంటలపై దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ చల్లుకోవాలని వారు తెలిపారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ ఆర్.శుభకర్‌రాజు, కె.శ్రీపత్‌రాయ్, ఇన్‌చార్జిలు ఎస్.జీతేంద్రబాబు, మోజేశ్వరరావు, డాక్టర్ వెంకటేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.





## Day 6 - Career Guidance to High School Students **Dt: 23/2/2016**

Faculty and NSS Volunteers of KL University have addressed the students of 9th and 10th Class in ZPHS, Revendrapadu about the career choices they have after schooling. Also pamphlets containing the information about scholarships was distributed to the students. At the end of the event Pens were distributed to 10th Class students.

### విద్యార్థులకు అవగాహన సదస్సు

**దుగ్గిరాల, న్యూస్‌టుడే:** కేఎల్‌యూ విద్యార్థులు రేవేంద్రపాడులో నిర్వహిస్తున్న జాతీయసేవాపథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా మంగళవారం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో భవిష్యత్తు ప్రణాళికపై అవగాహన సదస్సు నిర్వహించారు. పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. జాతీయసేవాపథకం అధ్యాపకులు డాక్టర్ శుభాకర రాజు, శ్రీపతిరాయ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, శివారెడ్డి సహాయ ఆచార్యులు విజయముని, సాయికృష్ణారెడ్డి, సమన్వయకర్తలు సురేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు లక్ష్యం వైపు దూసుకెళ్లాలి

**దుగ్గిరాల :** హైస్కూల్ స్థాయిలో భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకుని లక్ష్యంవైపు దూసుకెళ్లాలని కేఎల్ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ అధికారి శ్రీపతిరాయ్ తెలిపారు. రేవేంద్రపాడులో ఎన్‌ఎస్‌ఎస్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక హైస్కూల్లో విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికపై అవగాహన సదస్సు నిర్వహించారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులనుద్దేశించి శ్రీపతిరాయ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడికి వెళ్లినా ఉపాధి అవకాశాలు మెరిట్ విద్యార్థులనే వరిస్తాయని, ప్రతి విద్యార్థి పోటీపడి చదివి, ఉన్నత లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలన్నారు. పలువురు ఉన్నత శిఖరాలను అధిరోహించిన గొప్ప వ్యక్తులను గురించి వివరించడంతోపాటు వారు ఆ స్థాయికి ఎలా చేరుకున్నారో వివరించారు. ప్రతి విద్యార్థి, సమాజానికి, కుటుంబానికి, దేశానికి ఉపయోగపడే విధంగా ఏదో ఒక రంగంలో ప్రగతి సాధించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని డాక్టర్ ఆర్‌వీ శుభాకరరాజు అన్నారు. లక్ష్య సాధనకు అనసరించాల్సిన పలు అంశాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. డాక్టర్ వెంకటేశ్వర రావు, సురేష్, వికాస్ పాల్గొన్నారు.

### ప్రణాళికతో ముందుకు సాగాలి

**రేవేంద్రపాడు (దుగ్గిరాల) :** విద్యార్థులు మంచి భవిష్యత్ కోసం ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేఎల్‌యూ సహాయ ఆచార్యులు శివా రెడ్డి అన్నారు. మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో కేఎల్‌యూ విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపులో భాగంగా మంగళవారం భవిష్యత్ ప్రణాళికపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శివా రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి కోర్సులలో ప్రవేశాలు పొందాలి, భవిష్యత్ నిర్ధేశాలపై ఖచ్చితమైన అవగాహనతో ముందుకు వెళ్ళాలని తదితర అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ ఆర్.శుభాకర్‌రాజు, కె.శ్రీపతి రాయ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయమణి, సాయి కృష్ణారెడ్డి, కో-ఆర్డినేటర్లు పి.సురేష్, వికాష్ పాల్గొన్నారు.





# Day-7 - Awareness of Government Schemes to Villagers Dt:23/2/2016

As a last day activity NSS Volunteers have created awareness on various government schemes they can avail to the villagers. House to house campaign and also a public addressing system pulled by an auto were used to create the awareness in villagers.




## రేవేంద్రపాడులో ముగిసిన ఎన్ఎస్ఎస్ వారోత్సవాలు

**దుగ్గిరాల:** మండలంలోని రేవేంద్రపాడులో వారంపాటి జరిగిన జాతీయసేవాపథకం వారోత్సవాలు బుధవారంతో ముగిశాయి. 290 మంది కేఎల్ యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పారిశుధ్యం పల్స్‌పోలియో, మొక్కలు నాట టం, స్వచ్ఛభారత్, విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలపై ర్యాలీ, ప్రచారం చేశా రు. రేషన్‌కార్డులు, పింఛన్లు, మరుగుదొ డ్లు, తాగునీరు తదితర అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో చేపట్టిన కార్యక్రమాలతోపాటు పలుఅంశాలపై విద్యార్థులు జరిపిన సర్వే వివరాలను ప్రభుత్వానికి అందిస్తామని ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ ఆర్. శుభాకర్ రాజు, శ్రీపతిరాయ్ తదితరులు తెలిపారు. డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కిషోర్‌బాబు, జాకీర్‌హుస్సేన్, సురేష్, వికాస్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



## ముగిసిన జాతీయ సేవా పథకం శిబిరం

**రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే:** కేఎల్‌యూలోని జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో వారం రోజులుగా రేవేంద్రపాడులో జరుగుతున్న ప్రత్యేక శిబిరం

ప్రచారంలో పాల్గొన్న కేఎల్‌యూ విద్యార్థులు

బుధవారంతో ముగిసింది. మొత్తం మీద వివిధ బ్రాంచిలకు చెందిన 290 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు ఇందులో భాగస్వాములయ్యారు. ఆఖరు రోజు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన ఏర్పరిచారు. డాక్టర్ శుభాకరరాజు, కోగంటి శ్రీపతిరాయ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కిషోర్, డాక్టర్ జాకీర్‌హుస్సేన్ సమన్వయకర్తలు సురేష్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.





## ముగిసిన కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ శిబిరం

**తాడేపల్లి రూరల్ / దుగ్గిరాల :** కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఈ నెల 18వ తేదీ నుంచి దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడులో నిర్వహించిన శిబిరం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 290 మంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజల స్థితిగతులను తెలుసుకునేందుకు 908 కుపైగా కుటుంబాలను కలుసుకుని సర్వే నిర్వహించారు. స్వచ్ఛ భారత్, మొక్కలు నాటుట, పల్స్ పోలియో, పారిశుధ్యం, రోగ నివారణ చర్యలు, విద్యార్థుల భవిష్యత్ ప్రణాళికల తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ ఆర్. శుభాకర్‌రావు, కె. శ్రీపత్‌రాయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్‌బాబు, ఎస్‌కే జాకీర్ హుస్సేన్, డాక్టర్ ఎస్. వెంకటేశ్వరరావు, పి. సురేష్, వికాస్ పాల్గొన్నారు.

రేవేంద్రపాడులో పర్యటిస్తున్న కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

సాక్షి Thu, 25 February 2016
epaper.sakshi.com/c/8793158

**End Note:**

The camp was a sucess and the volunteers were able to bring change in the villagers with regard to the hyegine in their surroundings, which was identified as a major problem from the survey done.

**Special Article in Eenadu on 24/2/2016**



# సేవే మార్గం.. చైతన్యమే లక్ష్యం

## గ్రామీణుల సేవలో ఇంజినీరింగ్ విద్యార్థులు ✪ రేవేంద్రపాడులో ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ

స్వచ్ఛభారత్ ఆవశ్యకతను గ్రామీణ ప్రాంతాల్లో మరో మారు చాటారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఏ మేరకు ప్రయోజనం ఉంటుందో.. ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. దాని పట్ల వారిని చైతన్యవంతులను చేసి వీధుల్లో చెత్తవేయకుండా చేశారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేసే క్రమంలో చిన్నారుల్ని కేంద్రాలవైపు తెచ్చేలా తల్లుల్లో చైతన్యం తీసుకొచ్చారు. మొక్కల పెంపకం అవసరాన్ని చెప్పడంతోపాటు వాటిని పంపిణీ చేశారు. నిత్యం పుస్తకాలతో కుస్తీపట్టే కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ విద్యార్థులు సమాజ సేవలో భాగస్వామ్యులయ్యారు. ఆరు రోజులుగా రేవేంద్రపాడు గ్రామంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థి జీవితంలో మరో కోణాన్ని ఆవిష్కరించారు. వారు చేసిన కార్యక్రమాలు వారి మాటల్లోనే..

– న్యూస్‌టుడే, రేవేంద్రపాడు(దుగ్గిరాల)

ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్న దృశ్యం

### చదువులు ఆపవద్దని అవకాశాలు చెప్పాం

మేము రేవేంద్రపాడు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులతో మాట్లాడాం. బాలికలు ఎటువంటి పరిస్థితుల్లో చదువు ఇక్కడితోనే ఆపవద్దని చెప్పాం. ఆర్థికపరమైన ఇబ్బందులుంటే ఏ కోర్సుకు ఏ విధంగా ఉపకార వేతనాలు అందుతునానయి. వాటిని ఎలా పొందాలో వారికి చెప్పడమే ఓ జాబితా తయారుచేసి ఇచ్చాం. అవగాహన ఏర్పరచుకోవాలని తల్లిదండ్రులకు కూడా వివరించాం.

**భవాని, కావ్య, దివ్య, ప్రవల్లిక, భావన, రిషిత, స్వాతి తదితరులు**

### పచ్చదనాన్ని చాటాం

ఆరు రోజులుగా ఇక్కడ ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. మొక్కలు నాటాం. వాటిని పంపిణీ చేశాం. పోలియో చుక్కలు వేశాం. మాకు ఈ విధంగా సేవాపథకంలో పాల్గొనడం, మా విద్యార్థులంతా ఏ మాత్రం వెరవకుండా ఇంటింటికీ, దుకాణాలకు వెళ్లి అవగాహన ఏర్పరచడం ఎంతో సంతృప్తినిచ్చింది.

**వికాస్, విద్యార్థి సమన్వయకర్త**

### ఎంతో గర్వంగా ఉంది

మాకైతే ఎంతో గర్వంగా ఉంది. సమాజ సేవలో మా వంతు బాధ్యత నెరవేర్చామని. ఈ కార్యక్రమానికి మా విద్యార్థి సమన్వయకర్తగా ఉన్న వికాస్‌తో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. జాతీయసేవాపథకం ధ్రువీకరణ పత్రం వస్తుందని మేము రాలేదు. సేవ చేయాలనే ఇక్కడకు వచ్చాం. ఇక్కడకు వచ్చాక ఇంకా సమాజానికి సేవలు చేయాలనినిస్తోంది.

**విజయకృష్ణారెడ్డి, సాయి, సత్యనారాయణ, అరుణ్, ప్రమోద్ తదితరులు**

### 800 ఇళ్లు సర్వే చేశాం

మేము గ్రామంలో 800 ఇళ్లు సర్వే చేశాం. ప్రధానంగా తేలిందేంటంటే చెత్త సమస్య ఎక్కువగా ఉంది. ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. గ్రామంలో ఒక రిక్షా మాత్రమే ఉంది. 5200 మంది జనాభా ఉన్న గ్రామానికి ఆ రిక్షా చాలడం లేదు. అక్కడక్కడా కుండీలు పెట్టినా నిండిపోతున్నాయి. మురుగుసమస్య ఎక్కువగా ఉంది. చాలా మంది మల విసర్జనకు రోడ్డు మీదకు వచ్చేస్తున్నారు. శృంగారపురం వెళ్లే రోడ్డులో చెత్తను తగలేస్తున్నారు. అలా కాకుండా డంపింగ్‌యార్డు ద్వారా ఆర్థికంగానూ ఎలా పరిపుష్టి కావచ్చో వివరించాం. పంచాయతీ అధికారులను కలిసి చెప్పాం.

**సతీష్, మరో ఇద్దరు విద్యార్థులు**

Dt: 25-02-2016

# **State Level Seminar on Contemporary Technological Issues**

KL University

A Seminar was given on the theme of "Start up India and Stand Up India" to imbibe the culture of start-ups in Samyak, a techno Management Festival in KL University on 25/2/2016.

Dt:25, 26, 27-02-2016

# Swachh Bharat

KL University

Cleanliness Drive was conducted as part of KLU Fest "Samyak" during 25, 26, 27 February, 2016. Around 300 Posters displaying various messages were displayed throughout the campus to create awareness among Fest Participants.






**Special Camp 2**

**Dates: 15/3/2016 to 21/3/2016**

**Place: Revendrapadu Village, Duggirala Md, Guntur Dt**

**Schedule of the Camp:**

| Date | Activity |
|---|---|
| 15/3/2016 (Tuesday) | Survey in Vaddeswaram Village |
| 16/3/2016(Wednesday) | Career Guidance to High School Students and Dropouts |
| 17/3/2016(Thursday) | Dental Camp |
| 18/3/2016(Friday) | Medical Camp |
| 19/3/2016(Saturday) | Swachh Bharat |
| 21/3/2016(Monday) | Plantation |
| 21/3/2016(Monday) | Awareness Programme on Marketing Homemade Products to Dwarkra Groups in the village |

**Day0 - 14/3/2016 – Announcements about Special Camp**

## వడ్డేశ్వరంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నేడు

**వడ్డేశ్వరం(తాడేపల్లి), న్యూస్‌టుడే:** కోనేరు లక్ష్మయ్య విశ్వ విద్యాలయం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం ఈనెల 15 నుంచి 21వరకు తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శుభకరరాజు, శ్రీపతిరాయ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. 15న గ్రామంలోని ప్రజల స్థితి గతులపై సర్వే నిర్వహిస్తారు. 16న పదోతరగతి విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికపై అవగాహన కల్పిస్తారు. 17న దంతవైద్యశిబిరం, 18న సాధారణ వ్యాధుల వైద్యశిబిరం, 19న స్వచ్ఛ భారత్, 20న మొక్కలు నాటడం, 21న స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల అమ్మకాలపై అవగాహన నిర్వహిస్తారు.

## నేటినుంచి వడ్డేశ్వరంలో ఎన్ఎస్ఎస్ శిబిరం

**తాడేపల్లి రూరల్ :** మండల పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో ఈ నెల 15 నుంచి కేఎల్ యూనివర్సిటీ ఆధ్వర్యాన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నారు. ఈనెల 21 వరకు నిర్వహించే ఈ శిబిరంలో ప్రజల స్థితిగతులపై సర్వే, టెన్త్ విద్యార్థులకు భవిష్యత్‌పై అవగాహన, వైద్య శిబిరాలు, స్వచ్ఛ భారత్, మొక్కలు నాటటం, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల అమ్మకాలపై అవగాహన తదితర కార్యక్రమాలు ఉంటాయి. వైద్య శిబిరాలు పంచాయతీ కార్యాలయంలో జరుగుతాయని ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ శుభకర్‌రాజు, శ్రీపత్‌రాయ్ తెలిపారు.

## నేడు వడ్డేశ్వరంలో కేఎల్‌యూ-ఎన్ఎస్ఎస్ శిబిరం

**తాడేపల్లి:** మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ బృందం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు కేఎల్‌యూ ప్రతినిధులు డాక్టర్ శుభకర్‌రాజు, శ్రీపతిరాయ్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని ప్రజల స్థితిగతులు, భవిష్యత్తు ప్రణాళికపై అవగాహన కార్యక్రమం, దంత, జనరల్ వైద్యశిబిరాలు, స్వచ్ఛ భారత్, మొక్కలు నాటడం, స్వయం సహాయక సంఘాలవారి ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమాలుంటాయన్నారు.

## నూరు శాతం పన్ను వసూలు చేయాలి

**మంగళగిరి టౌన్:** మునిసిపల్ కమిషనరు టీవీ రంగారావు సోమవారం రాత్రి వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్షించారు. నూరు శాతం పన్ను వసూలు చేయాలని, అవసరమైతే మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేయడానికి వెనకాడవద్దని సూచించారు.

## Day 1 - Survey in Vaddeswaram **Dt:15/3/2016**


Survey was conducted to know the status of the livelihood of the villagers. The survey was conducted in around 500 households and data about the literacy, food habits, healthcare, and hygiene were collected.



### కేఎల్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సర్వే

**తాడేపల్లి:** తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలో కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం విద్యార్థులు ప్రత్యేక శిబిరంలో భాగంగా సర్వే నిర్వహించారు. గ్రామంలోని ప్రజల స్థితిగతులపై ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అంగన్‌వాడీల సహాయంతో ఇంటింటి సర్వే నిర్వహించారు. మొదటి రోజు 300 ఇళ్లపై సర్వే చేపట్టగా, పారిశుధ్య లోపం వలన దోమల ఉధృతి ఎక్కువగా ఉందని, ప్రజలు వారి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను సర్పంచ్ కత్తిక మల్లేశ్వరి, గ్రామ కార్యదర్శి అమరేష్ దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. వార్డు సభ్యులు కత్తిక మల్లికార్జునరావు, సిబ్బంది సహకారం అందించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ శుభాకర్‌రాజు, శ్రీపతిరాయ్, శివారెడ్డి, సీఈఏ కో ఆర్డినేటర్లు వెంకటేశ్వరరావు, సురేష్, వికాస్ పర్యవేక్షించారు.

సర్వే చేస్తున్న కేఎల్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు



### గ్రామాల్లో విద్యార్థుల సర్వే

**మంగళగిరి, న్యూస్‌టుడే:** వడ్డేశ్వరంలోని కె.ఎల్.యూనివర్సిటీ జాతీయ సేవా విభాగం విద్యార్థులు మంగళవారం గ్రామాలలో ప్రజల స్థితిగతులపై సర్వే నిర్వహించారు. జాతీయ సేవా విభాగం అధికారి డాక్టర్ శుభకరరాజు, కె.శ్రీపతిరాయ్ ఆధ్వర్యంలో విద్యార్థులు అంగన్‌వాడీ కార్యకర్తల సాయంతో ఇంటింటికి వెళ్లి సర్వే చేశారు. పారిశుద్ధ్య లోపం, దోమల ఉధృతి ఉన్నట్టు వారు గుర్తించారు. సర్పంచి మల్లేశ్వరి, కార్యదర్శి అమరేష్ దృష్టికి ఈ సమస్యలు తీసుకువెళ్లారు. మల్లికార్జునరావు, సహాయ ప్రొఫెసర్ శివారెడ్డి, కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, పి.సురేష్, వికాస్ పాల్గొన్నారు.





# **Day 2- Career Guidance to Pass outs** Dt:16/3/2016

NSS Volunteers of KL University have addressed the students of 9th and 10th Class in ZPHS, Vaddeswaram about the career choices they have after schooling.

This was conducted on the eve of Farewell Day.

## ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం

**తాడేపల్లి(మంగళగిరి), న్యూస్‌టుడే:** విద్యార్థి భవిష్యత్ ప్రణాళికతో అడుగులు వేయాలని కె.ఎల్. విశ్వవిద్యాలయం సహాయ ఆచార్యుడు కె.శ్రీపతిరాయ్ అన్నారు. వడ్డేశ్వరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కె.ఎల్.యు. ఎన్.ఎస్.ఎస్. ప్రత్యేక శిబిరం బుధవారం నిర్వహించారు. విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ఏయే కోర్సులు అభ్యసిస్తే ఎలాంటి ఉద్యోగాలు వస్తాయి, గ్రామీణ ప్రాంత ఆడపిల్లలకు చదువు చాలా అవసరమని సలహా ఇచ్చారు. ఎన్.ఎస్.ఎస్. అధికారి ఆర్.శుభాకరరాజు, సీఈఏ కో-ఆర్డినేటర్ ఎస్.వెంకటేశ్వర్లు, సురేష్, వికాస్ పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

## విద్యపై భవిష్యత్ ప్రణాళిక అవసరం

కేఎల్‌యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీపత్‌రాయ్



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**తాడేపల్లి రూరల్ :** ప్రతి విద్యార్థి భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకుని విద్యాభ్యాసం కొనసాగించాలని కేఎల్‌యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కె. శ్రీపత్ రాయ్ విద్యార్థులకు సూచించారు. తాడేపల్లి మండలంలోని వడ్డేశ్వరం జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి తర్వాత ఏయే కోర్సులు అభ్యసిస్తే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు ఉంటాయో వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆడపిల్లలకు చదువు అనవసరమనే నానుడికి స్వస్తి పలకాలని, ఈ రోజుల్లో విద్య ఎంత అవసరమో మీరు తల్లిదండ్రులకు తెలియజెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ శుభకరరాజు, సీఈఏ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, పి. సురేష్, విద్యార్థి కోఆర్డినేటర్ వికాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




## విద్యపై భవిష్యత్ ప్రణాళిక అవసరం

**తాడేపల్లి:** ప్రతి విద్యార్థి భవిష్యత్ ప్రణాళిక రూపొందించుకుని విద్యాభ్యాసం కొనసాగించాలని కేఎల్‌యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ కే.శ్రీపతిరాయ్ అన్నారు. బుధవారం తాడేపల్లి మండలం వడ్డేశ్వరం జడ్పీ హైస్కూల్‌లో కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి తరువాత ఏ కోర్సులు అభ్యసిస్తే ఎలాంటి అవకాశాలుంటాయో విద్యార్థులకు వివరించారు. గ్రామ ప్రాంతాల్లో ఆడపిల్లలకు చదువు అనవసరం అన్న నానుడికి స్వస్తి పలకాలని, ఈ రోజుల్లో విద్య ఎంత అవసరమో తల్లిదండ్రులకు తెలియపరచాలన్నారు. ప్రతి ఒక్కరూ భవిష్యత్తును లక్ష్యంగా పెట్టుకుని గమ్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శుభాకర్ రాజు, సీఈఏ కో ఆర్డినేటర్లు డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు, సురేష్, విద్యార్థి కో ఆర్డినేటరు వికాస్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

# Day 3- Dental Camp **Dt:17/3/2016**

Dental camp was organized in association with Dr Sudha Nagwswara Rao Dental College, Vijayawada. Around 250 Villagers had checkup done and medicines, scaling was done for free of cost. 10 Dentists and Interns have participated in the camp.



**250 మందికి ఉచిత దంత వైద్య పరీక్షలు**

**వడ్డేశ్వరం(తాడేపల్లి), న్యూస్‌టుడే:** తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో కేఎల్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల నేతృత్వంలో గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని 250 మందికి ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సర్పంచి కత్తిక మల్లేశ్వరి ప్రారంభించారు. డాక్టర్ సుధా నాగేంద్రరావ్, డాక్టర్ ఎంవీ రామోజీరావు, డాక్టర్ జీఎం నాయుడు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉప సర్పంచి శిలార్షా, పంచాయతీ కార్యదర్శి గల్లా అమరేష్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్స్ శుభకర్‌రాజు, శ్రీపతిరాయ్ తదితరులు పాల్గొన్నారు.



# Day 4- Medical Camp


**Dt: 18/3/2016**

Medical Camp was conducted with a team of 4 doctors from Urban Health Care Center, Siddartha College, Vijayawada. Total of 182 Villagers have participated in the camp and health checkup was done. Medicines were distributed for free of cost. This event was inaugurated by Dr Habibulla Khan, Dean Student Affairs KLU and Mr Mallikarjuna Rao, Vaddeswaram.



వడ్డేశ్వరంలో ఉచిత వైద్యశిబిరం

తాడేపల్లి: మండలంలోని వడ్డేశ్వరంలో కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేఎల్‌యూ డీన్ అబీబుల్లాఖాన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలను అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటుచేశామన్నారు. శిబిరంలో బీపీ, మధుమేహం, కీళ్లనొప్పులు, ఆయాసం, కంటికి సంబంధించిన వ్యాధి బాధితులను పరీక్షించి, 182 మందికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. కార్యక్రమంలో వైద్యులు యామిని సత్య, సింధు, బేగం, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీపతిరాయ్, సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



వడ్డేశ్వరంలో 182 మందికి వైద్య సేవలు

వడ్డేశ్వరం(తాడేపల్లి): మండలం వడ్డేశ్వరంలో కేఎల్‌యూ జాతీయ సేవా విభాగం(ఎన్ఎస్ఎస్) నేతృత్వంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. దీనిని కేఎల్‌యూ విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ హబీబుల్లాఖాన్, గ్రామ పంచాయతీ ప్రతినిధి కత్తిక మల్లికార్జునరావు ప్రారంభించారు. రక్తపోటు, మధుమేహం, కీళ్లనొప్పులు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, జ్వరాలకు పిన్నమనేని సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యులు యామినేని సత్య, సింధు, నిస్సాబేగం, జ్యోతిర్మయి వైద్య పరీక్షలు నిర్వహించారు. 182 మందికి సేవలు అందించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు శుభకరరాజు, శ్రీపతిరాయ్, సీఈఏ కో-ఆర్డినేటర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సురేష్, విద్యార్థి కో- ఆర్డినేటర్లు వికాస్, సతీష్, శివకృష్ణ పాల్గొన్నారు.

రక్తపోటును పరీక్షిస్తున్న వైద్యురాలు





# Day 5- Swachh Bharat **Dt:19/3/2016**

NSS Volunteers conducted swachh Bharat by cleaning the streets in main centers near village center, food stalls. They created awareness in all the shops to maintain dustbins and proper hygiene. Also the volunteers visited various households to maintain neatness in their surroundings and usage of dustbins. Rally was conducted in the streets of the village to create awareness.

### వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అవసరం

**తాడేపల్లి రూరల్ :**ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ శుభకరరాజు, కె.శ్రీపత్ రాయ్ సూచించారు. కేఎల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శనివారం వడ్డేశ్వరంలో 'స్వచ్ఛభారత్' కార్యక్రమం నిర్వహించారు. కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని వీధులను శుభ్రం చేసి, చెత్తను ఎత్తి కుండీలలో వేశారు. చెత్తను వీధులు, కాలువల్లో వేయవద్దని, పంచాయితీ రిక్షాలోనే వేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేస్తే దోమలు వృద్ధి చెంది, ప్రజలు వ్యాధుల బారిన పడతారని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు క్లీన్ ఇండియా - గ్రీన్ ఇండియా అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సీఈఏ కోఆర్డినేటర్లు డాక్టర్ వెంకటేశ్వరరావు, పి.సురేష్, విద్యార్థి కోఆర్డినేటర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Sun, 20 March 2016
epaper.sakshi.com/c/9213

### పరిసరాల శుభ్రత పాటించాలి

**తాడేపల్లి:** ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రతను కూడా పాటించాలని కెఎల్‌యూ ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఆర్ సుధాకర్‌రాజు అన్నారు. మండలంలోని వడ్డేశ్వరం గ్రామంలో శనివారం కెఎల్‌యూ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుధాకర్‌రాజు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా లేకుంటే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పిస్తూ విద్యార్థులు క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా అంటూ నినాదాలు చేశారు. గ్రామంలోని వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీపతిరాయ్, డాక్టర్ వెంకటేశ్వరరావు, సురేష్, వికాస్, వలంటీర్లు పాల్గొన్నారు.




వడ్డేశ్వరంలో ర్యాలీలో పాల్గొన్న కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



### పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

**వడ్డేశ్వరం(తాడేపల్లి), న్యూస్‌టుడే :** తాడేపల్లి మండలం వడ్డేశ్వరం గ్రామంలో కేఎల్‌యూ జాతీయ సేవా విభాగం నేతృత్వంలో విద్యార్థులు శనివారం పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా వీధులను శుభ్రపరిచారు. కార్యక్రమాన్ని వార్డు సభ్యులు కత్తిక మల్లికార్జునరావు ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు శుభకరరాజు, శ్రీపతిరాయ్ తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు

**Dt: 21-03-2016**

# Day- 6 Plantation Drive

Vaddeswaram

Plantation Drive is conducted in village of Vaddeswaram, Guntur Dt. on 21/03/2016. Around 188 Volunteers and Faculty Incharges participated in the programme. Students visited around 200 Households and handed over the plants and explained the importance of Cleanliness and Afforest ration. Volunteers visited the shops and explained them how to maintain cleanliness in their surroundings.

**Event Photos:**



# Day 7- Awareness on Marketing for Self Help Groups – Dwakra Groups

**Dt: 21/3/2016**

Team of Volunteers of NSS conducted the usage of technology to dwakra self help groups in the village of vaddeswaram to maintain their livelihood. The insights on importance and the trends in the recent days were given to the dwakra team.

## డ్వాక్రా మహిళలు సాంకేతికతను ఉపయోగించుకోవాలి



ప్రదర్శన నిర్వహిస్తున్న కేఎల్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

**తాడేపల్లి:** డ్వాక్రా సంఘాల సభ్యులు సాంకేతికతను ఉపయోగించుకుని తమ ఉత్పత్తులను విక్రయించుకోవాలని కేఎల్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌చార్జి, ఎంబీఏ అసిస్టెంట్ ప్రొఫెసర్ జాకీర్ హుస్సేన్ సూచించారు. కేఎల్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో వడ్డేశ్వరంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం సోమవారంతో ముగిసింది. చివరి రోజున పంచాయతీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామంలోని డ్వాక్రా సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. డ్వాక్రా ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో ఎలా మార్కెటింగ్ చేసుకోవాలి, ప్రముఖ ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థలతో ఎలా ఉత్పత్తులను అమ్ముకోవాలన్న అంశంపై అధ్యాపకులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్‌బాబు, శుభాకర్‌రాజు, శ్రీపతిరాయ్, డాక్టర్ వెంకటేశ్వర్లు, సురేష్, వలంటీర్లు పాల్గొన్నారు.

**ముగిసిన శిబిరం:** వడ్డేశ్వరం గ్రామంలో ఈ నెల 15 నుంచి కేఎల్‌యూ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారంతో ముగిసింది. ప్రజల స్థితిగతులపై సర్వే, పదో తరగతి విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళిక, అవగాహన, ఉచిత దంత, సాధారణ వైద్యశిబిరాలు, స్వచ్ఛ భారత్, డ్వాక్రా సంఘాలకు అవగాహన వంటి కార్యక్రమాలు నిర్వహించారు.

## లేమల్లె టీడీపీ నేత కృష్ణ మృతి

**అమరావతి:** మండల పరిధిలోని లేమల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కంతేటి కృష్ణ(47) సోమవారం గుండెపోటుతో మరణించారు. గుండెపోటు రావడంతో గుంటూరులోని ఓ వైద్యశాలలో చేర్చారు. కానీ, అప్పటికే కృష్ణ మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పడంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. ఆయన మరణం వార్త తెలిసి పెదకూరపాడు ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్, పలువురు టీడీపీ నాయకులు సంతాపం తెలిపారు.

## డ్వాక్రా మహిళలు సాంకేతికతను ఉపయోగించుకోవాలి

**తాడేపల్లి రూరల్ :** డ్వాక్రా సంఘాల సభ్యులు సాంకేతికతను ఉపయోగించుకుని తమ ఉత్పత్తులను విక్రయించుకోవాలని కేఎల్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ ఇన్‌చార్జి, ఎంబీఏ అసిస్టెంట్ ప్రొఫెసర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. కేఎల్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో వడ్డేశ్వరంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం సోమవారం ముగిసింది. చివరి రోజు పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామంలోని డ్వాక్రా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

డ్వాక్రా మహిళలు ఆర్థిక బలోపేతం కోసం వారు తయారు చేసే ఉత్పత్తులకు విస్తృతమైన విపణి అవకాశాలు ఎలా కల్పించాలి? డ్వాక్రా ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో ఎలా మార్కెటింగ్ చేసుకోవాలి? ఏయే ఉత్పత్తులకు ఆన్‌లైన్‌లో గిరాకీ ఉంటుందనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగాధిపతి డాక్టర్ కిషోర్‌బాబు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ శుభకరరాజు, కె శ్రీపతిరాయ్, సీఈఏ కోఆర్డినేటర్లు డాక్టర్ వెంకటేశ్వర్లు, పి. సురేష్, వాలంటీర్లు పాల్గొన్నారు.


డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పిస్తున్న ప్రొఫెసర్ హుస్సేన్ తదితరులు

Date: 01/04/2016

**"Buckingham Canal Cleaning Project"**

K L University NSS Cell has decided to undertake cleaning of the canal adjacent to our campus premises, “The Buckingham Canal” as part of Swachh Bharat program. Hon’ble Minister for Irrigation & Water Resources, Govt.of A.P. Sri.Devineni Uma Maheswara Rao has kindly accepted to be the Chief Guest for the inauguration of this Nobel program. The program was planned to inaugurate on 1st April and conduct the drive with strength of 2000 Students. But due to inflow of water which was released by Department it had to be postponed.

Date: 06/04/2016

# **Rice Challenge**

Aastha Club of KLU University in coordination with NSS Cell conducted a Rice Challenge to collect Rice Bags from the students and faculty of the University. The initiative took place on 6th April. Collection points were setup in various locations of the university and the collected rice was distributed to various organizations.

**Event Photos:**



Date: 16/04/2016

# NSS Annual Meeting

Appreciation program for the volunteers of NSS Cell was conducted on 16th April, 2016. Dr Habibulla Khan, Dean Student Affairs gave a message to the volunteers. Annual Report of events in University is presented by Mr Sripath Roy, NSS PC to all the volunteers and staff.

**Event Photos & Press Clippings:**









K L University
Accredited by NAAC as 'A' Grade University
Greenfields, Vaddeswaram-522502, Guntur Dt. A.P. INDIA.
KONERU LAKSHMAIAH EDUCATION FOUNDATION
(Deemed to be University, Estd. u/s 3 of UGC Act, 1956)

NATIONAL SERVICE SCHEME

Certificate of Participation

This is to certify that Mr./Ms ____________________ of ____________________ has Participated in NSS Special Camp on __________ in Vaddeswaram village, Tadepalli Mandal, Guntur District, Organised by K L University-NSS Cell during 15th to 21st March, 2016.

KLU-NSS Programme
Co-ordinator

Dr. Habibulla Khan
Dean, Students Affairs, KLU

**విద్యార్థి దశ నుంచే సమాజ సేవ**

fb.com/klunews

**వడ్డేశ్వరం(తాడేపల్లి), న్యూస్‌టుడే:** విద్యార్థి దశ నుంచి సమాజ సేవను అలవర్చుకోవాలని కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ హబీబుల్లాఖాన్ అన్నారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం వద్దవున్న కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా విభాగం వార్షిక విజయ వేడుకలను విద్యార్థులు నిర్వహించారు. జాతీయ సేవా విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీపతిరాయ్, డాక్టర్ వెంకటేశ్వరరావు, మోజేశ్వర్‌రావు, జాఖీర్‌హుస్సేన్, విజయ్‌కుమార్, సీఈఏ కోఆర్డినేటర్ ఎన్.వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రొవైస్ ఛాన్స్‌లర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ హబీబుల్లా ఖాన్ విద్యార్థులకు జాతీయ సేవావిభాగం పత్రాలను విద్యార్థులకు అందజేశారు.

## **NSS State conference for NSS Programme Coordinators:**

Date:26-04-2016

NSS State conference for NSS Programme Coordinators of Andhra Pradesh and Telangana was conducted in the Office of Commissioner, Youth Affairs Ministry, Hyderabad. The proceedings were initiated by Mr Gokul Krishnan, Regional Director, NSS. The discussions were conducted by Director NSS, Mr Ravi Kanth Gupta,

Secretary of Ministry of Youth Affairs and Vice President of Nehru Yuva Kendram. The progress review was conducted by Mr Ramachandra, State NSS Cell Liaison officer. Hon'ble Secretary has given salient decisions taken up by the Govt of India. Mr Sripath Roy, NSS Programme Coordinator has attended this meeting.

********************